ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 12.09.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో ద్వైపాక్షిక చర్చలు జరపుతారు.

2. బ్రిక్స్ 18వ శిఖరాగ్ర సమావేశం ఈరోజు న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ప్రారంభమవుతుంది.

3. విద్యారంగంలో వస్తున్న నూతన ఆవిష్కరణలను ప్రపంచానికి పరిచయం చేసేందుకు భారత్ ఇన్నోవేట్స్ ఎక్స్ పోజిషన్ రూపొందించామని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి అన్నారు.

4. మహిళల హాకీ జూనియర్ ఆసియా కప్ లో భాగంగా చైనాలో జరిగిన మొదటి సెమీఫైనల్ మ్యాచ్ లో భారత్, దక్షిణ కొరియా పై విజయం సాధించి ఫైనల్స్ కు చేరుకుంది.

-------------------------

**BRICS**

బ్రిక్స్ 18వ శిఖరాగ్ర సమావేశం ఈరోజు న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ప్రారంభమవుతుంది. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో బ్రెజిల్, చైనా, ఈజిప్ట్, ఇథియోపియా, ఇండోనేషియా, భారత్, ఇరాన్, రష్యా, సౌదీ అరేబియా, దక్షిణాఫ్రికా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ సహా పదకొండు అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలు ఏకతాటిపైకి రానున్నాయి. ఈ సమావేశంలో ప్రపంచ పాలన, బహుపక్షవాదం, వాణిజ్యం,

పెట్టుబడులు, సాంకేతికత, ఆహార, ఇంధన భద్రత, ఆరోగ్య సంరక్షణ, విపత్తు వంటి ముఖ్యమైన అంశాలపై బ్రిక్స్ సభ్య దేశాల నాయకులు చర్చించనున్నారు. ఈ శిఖరాగ్ర సమావేశం స్థితిస్థాపకత, ఆవిష్కరణ, సహకారం, స్థిరత్వం కోసం నిర్మాణం అనే ఇతివృత్తంతో జరుగుతోంది.

ఈ ప్రతిష్టాత్మక శిఖరాగ్ర సమావేశంలో పలువురు ప్రపంచ అగ్రనేతలు పాల్గొననున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో పాటు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామఫోసా, ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దుల్ ఫత్తా ఎల్-సిసి, ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో, ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియన్ తదితరులు పాల్గొననున్నారు. ఈ శిఖరాగ్ర సమావేశం సందర్భంగా ప్రధాన మంత్రి ఈరోజు BRICS నాయకులతో వరుస ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, అబుదాబి క్రౌన్ ప్రిన్స్ షేక్ ఖాలిద్ బిన్ మొహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్, ఇథియోపియా ప్రధాన మంత్రి అబియ్ అహ్మద్ అలీ, మలేషియా ప్రధాన మంత్రి అన్వర్ ఇబ్రహీం, వియత్నాం ప్రధాన మంత్రి లె మిన్ హుంగ్ లతో సమావేశం కానున్నారు.

**NSD**

**-----------------------------**

**DAY PM-BILATERALS**

న్యూఢిల్లీలో జరుగుతున్న BRICS 18వ శిఖరాగ్ర సదస్సు సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు ఇథియోపియా ప్రధాని డాక్టర్ అబీ అహ్మద్ అలీతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఇరు దేశాల ద్వైపాక్షిక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే లక్ష్యంతో చర్చలు జరిపినట్లు విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఆర్థిక సహకారం, రక్షణ, భద్రతా భాగస్వామ్యం, సామర్థ్య నిర్మాణం వంటి కీలక రంగాలలో సాధించిన పురోగతిని ఇద్దరు నేతలు సమీక్షించారు. ఈ సమావేశంలో, 18వ BRICS శిఖరాగ్ర సదస్సులో ఇథియోపియా పాల్గొనడం పట్ల ప్రధానమంత్రి మోదీ అభినందనలు తెలిపారు భారత అధ్యక్షతన జరుగుతున్న

BRICS శిఖరాగ్ర సదస్సు సందర్భంగా ప్రధానమంత్రి మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీంతో కూడా ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో ద్వైపాక్షిక చర్చలు జరపుతారు.

**NSD**

----------------------------

**BRICS BUSINESS FORUM-LEADERS SESSION**

ప్రపంచ వాణిజ్యానికి సురక్షితమైన సముద్ర మార్గాలు, నావికుల భద్రత ఎంతో ముఖ్యమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. వాణిజ్య అడ్డంకులను తొలగించి, వ్యాపార అవకాశాలను విస్తరించేందుకు బ్రిక్స్ దేశాలు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. భారత్ నేడు వృద్ధికి, స్థిరత్వానికి నమ్మకమైన వనరుగా నిలుస్తోందని చెప్పారు. మేక్ ఇన్ ఇండియా, ఇన్నోవేట్ విత్ ఇండియా, స్కిల్ ఫర్ ది వరల్డ్ నినాదాలను పునరుద్ఘాటించారు. 2014 నుండి భారత్ దాదాపు 40 దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకుందని గుర్తుచేశారు.

**S/B PM MODI**

బ్రిక్స్ ఇంక్యుబేటర్ నెట్‌వర్క్, ఎంఎస్ఎంఈ పోర్టల్, స్టార్టప్ ఇన్నోవేషన్ ఫండ్ వంటి కార్యక్రమాల ద్వారా స్టార్టప్‌లు, చిన్న, మధ్యతరహా పరిశ్రమలను మార్కెట్లతో అనుసంధానించాలని మోదీ కోరారు. బ్రిక్స్ దేశాలు ప్రపంచ జనాభాలో 50 శాతం, జీడీపీలో 40 శాతం, ప్రపంచ వాణిజ్యంలో 25 శాతానికి పైగా ప్రాతినిధ్యం వహిస్తున్నాయని తెలిపారు. 2006లో 4 దేశాలతో ప్రారంభమైన ఈ కూటమి, నేడు 21 దేశాలతో విస్తరించిందని హర్షం వ్యక్తం చేశారు.

**NSD**

----------------------------

**BIRLA-GURU GRANTH SAHIB**

గురు గ్రంథ సాహిబ్ ప్రకాష్ పురబ్ సందర్భంగా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర హోం మంత్రి అమిత్ షా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. గురు గ్రంథ సాహిబ్ మానవత్వం, ప్రేమ, సమానత్వం, సేవ, దయ, సామరస్యాల గురించి గొప్ప ఆధ్యాత్మిక సందేశాన్ని ఇస్తుందని ఓం బిర్లా సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు.

గురు గ్రంథ సాహిబ్ బోధనలు అందరిలోనూ సత్య మార్గంలో నడిచేందుకు, నిరుపేదలకు సేవ చేసేందుకు, తోటి ప్రాణుల పట్ల ప్రేమ, గౌరవభావాలను పెంపొందించేందుకు స్ఫూర్తినిస్తాయని అమిత్ షా తెలిపారు. గురు గ్రంథ సాహిబ్ పవిత్ర బోధనల వెలుగు ప్రతి ఒక్కరి జీవితాన్ని జ్ఞానం, విజ్ఞానం, శాంతి, సత్సంకల్పాలతో ప్రకాశింపజేయాలని, సమాజంలో సోదరభావం, ఐక్యత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు.

**NSD**

-----------------------------

**JOSHI- BHARAT INNOVATES**

BRICS సదస్సు సందర్భంగా ఏర్పాటు చేసిన భారత్ ఇన్నోవేట్స్ ఎక్స్ పోజిషన్ అనేది ఉన్నత విద్య, పరిశోధనా సంస్థల నుండి వస్తున్న నూతన ఆవిష్కరణలను ప్రపంచానికి పరిచయం చేయడానికి రూపొందించబడిందని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి అన్నారు. సోషల్ మీడియా పోస్టులో వీడియో సందేశాన్ని పంచుకుంటూ, ఎక్స్ పోజిషన్‌కు విచ్చేస్తున్న ప్రముఖులందరికీ స్వాగతం పలకడం దేశానికి గర్వకారణమని జోషి పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశ ఆవిష్కరణ వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందిందని ఆయన అన్నారు. భారత్ ఇన్నోవేట్స్ ప్రయాణం ప్రపంచవ్యాప్తంగా ఒక ప్రభావాన్ని సృష్టించిందని జోషి తెలిపారు.

**NSD**

-----------------------------

**PM-KMY- 7 YEARS WITH VC**

ప్రధాన మంత్రి కిసాన్ మాన్‌ధన్ యోజన నేటితో ఏడేళ్లు పూర్తి చేసుకుంది. చిన్న, సన్నకారు రైతులకు సామాజిక భద్రత కల్పించే లక్ష్యంతో 2019లో ఈ పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకం కింద అర్హులైన రైతులకు 60 ఏళ్ల వయస్సు తర్వాత నెలకు కనీసం మూడు వేల రూపాయల కనిష్ట పెన్షన్ లభిస్తుంది. వృద్ధాప్యంలో రైతులకు ఆర్థిక స్థిరత్వం, భద్రత కల్పించేందుకు ఈ పెన్షన్ పథకం రూపొందించబడింది. గత ఏడేళ్లలో చిన్న, సన్నకారు రైతులకు ఇది ఒక ముఖ్యమైన సామాజిక భద్రతా పథకంగా నిలిచింది. భవిష్యత్తు కోసం

మరింత ఆర్థిక నమ్మకంతో ప్రణాళికలు వేసుకోవడానికి ఇది రైతన్నలకు ఎంతగానో సహాయపడుతోంది.

**NSD**

**----------------------------**

**GOVT-AWAS YOJANA**

తెలంగాణ సహా ఆరు రాష్ట్రాలలోని పట్టణ ప్రాంతాల్లో ..ప్రధానమంత్రి ఆవాస్ యోజన-2 కింద 18 లక్షల 77 వేల ఇళ్ల నిర్మాణానికి కేంద్రం ఆమోదించింది. ఈ పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలని పట్టణాభివృద్ధి శాక కార్యదర్శి సతేంద్ర సింగ్ ఆయా రాష్ట్రాలను కోరారు. న్యూఢిల్లీలో గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శి సతేంద్ర సింగ్ అధ్యక్షతన జరిగిన సెంట్రల్ శాంక్షనింగ్ అండ్ మానిటరింగ్ కమిటీ తొమ్మిదవ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.

**NSD**

**----------------------------**

**UP FLOOD RELIEF**

ఉత్తరప్రదేశ్‌లో వరద పరిస్థితి తీవ్రంగా మారడంతో, ప్రభావిత కుటుంబాలకు సహాయం చేయడానికి ప్రభుత్వం సహాయక చర్యలను ముమ్మరం చేసింది. భారీ వర్షాలు, రిజర్వాయర్ల నుండి నీటి విడుదలతో సుమారు 25 జిల్లాలు నీటమునిగాయి. గురువారం దాదాపు 8,000 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించామని, దీంతో మొత్తం నిర్వాసితుల సంఖ్య 21 వేలకు చేరుకుందని, సహాయ శిబిరాల్లో సుమారు 3 వేల మంది ఆశ్రయం పొందుతున్నారని రాష్ట్ర సహాయ కమిషనర్ కార్యాలయం తెలిపింది. లక్నోతో సహా పలు జిల్లాల్లో వర్షాలు కొనసాగుతున్నాయి. రానున్న ఐదు రోజుల్లో తూర్పు, పశ్చిమ ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

**----------------------------**

**9/11 ANNIVERSARY**

అమెరికాలో సెప్టెంబర్ 11 ఉగ్రవాద దాడి జరిగి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, ప్రాణాలు కోల్పోయిన 3,000 మందికి దేశవ్యాప్తంగా నివాళులు అర్పించారు. 2001 సెప్టెంబర్ 11న అల్-ఖైదా ఉగ్రవాదులు నాలుగు విమానాలను హైజాక్ చేసి దాడులకు పాల్పడ్డారు.పెంటగాన్ వద్ద జరిగిన స్మారక కార్యక్రమంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ పాల్గొని నివాళులు అర్పించారు. మాజీ అధ్యక్షులు జార్జ్ డబ్ల్యూ బుష్, బిల్ క్లింటన్, బరాక్ ఒబామా , జో బైడెన్ కూడా ఈ కార్యక్రమాల్లో హాజరయ్యారు.ఈ దాడుల్లో మరణించిన వారి పేర్లను చదువుతూ, వారు దేశం కోసం చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. విమానాన్ని కాపాడేందుకు ప్రాణాలర్పించిన ప్రయాణికుల ధైర్యాన్ని కొనియాడారు. ఈ దాడుల తదనంతరం ప్రపంచవ్యాప్తంగా భద్రతాపరంగా అనేక మార్పులు వచ్చాయి.

**NSD**

-----------------------------

**IMD-WEATHER**

ఈరోజు తీరప్రాంత ఆంధ్రప్రదేశ్‌లో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ ఆరెంజ్ కలర్ హెచ్చరికను జారీ చేసింది. ఉత్తరాఖండ్, గుజరాత్, కొంకణ్, గోవా, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్‌లలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఒడిశా, తెలంగాణ, పశ్చిమ బెంగాల్ , ఈశాన్య భారతదేశంలోని కొన్ని ప్రాంతాలలో కూడా ఇలాంటి వాతావరణ పరిస్థితులే ఉంటాయని ఐఎండి తెలిపింది. రేపటి వరకు తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్, విదర్భ, బీహార్, రాజస్థాన్, అండమాన్ నికోబార్ దీవులలో ఉరుములు, మెరుపులతో కూడిన వాతావరణం ఉంటుందని వాతావరణ శాఖ పేర్కొంది.

**NSD**

-----------------------------

**DAY HOCKEY**

మహిళల హాకీ జూనియర్ ఆసియా కప్ లో భాగంగా చైనాలోని మోకిలో జరిగిన మొదటి సెమీఫైనల్ మ్యాచ్ లో భారత్, దక్షిణ కొరియాల పై విజయం సాధించి ఫైనల్స్ కు చేరుకుంది. అంతకుముందు భారత్ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో పాకిస్తాన్‌పై 19-0 తేడాతో విజయం సాధించి సెమీఫైనల్స్‌లోకి వెళ్లింది. రెండవ సెమీఫైనల్‌లో చైనా, జపాన్‌తో తలపడుతుంది. నిన్న జరిగిన పురుషుల జూనియర్ ఆసియా కప్ మొదటి సెమీఫైనల్‌లో మలేషియాను 3-1 తేడాతో ఓడించి భారత జట్టు ఫైనల్ కు చేరుకుంది. రేపు జరగనున్న ఫైనల్‌లో భారత్ దక్షిణ కొరియాతో తలపడనుంది.

**NSD**

----------------------------

**CRICKET-T20 ASIA CUP**

మహిళల T20 ఆసియా కప్ క్రికెట్‌లో భాగంగా రేపు దుబాయ్ వేదికగా జరిగే ఫైనల్ మ్యాచ్ లో భారత్, శ్రీలంకతో తలపడుతుంది. నిన్న రాత్రి జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో పాకిస్థాన్‌ను నాలుగు వికెట్ల తేడాతో ఓడించి శ్రీలంక ఫైనల్‌లోకి ప్రవేశించింది. 131 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంక, 18.4 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 134 పరుగులు చేసి లక్ష్యాన్ని ఛేదించింది.

**NSD**

----------------------------

**SANJIO:HC DP-I 12.09.2026**

**DAY BRICS SUMMIT**

The 18th BRICS Summit is set to begin at Bharat Mandapam in New Delhi this afternoon. The two-day grand event will bring together eleven major emerging and developing economies, including Brazil, China, Egypt, Ethiopia, Indonesia, India, Iran, Russia, Saudi Arabia, South Africa, and the UAE. During the high-level event, leaders of the BRICS member countries are expected to discuss key issues, including global governance, multilateralism, trade and investment, technology, food and energy

security, healthcare, disaster resilience, and critical supply chains. The Summit is being held under India's 2026 BRICS chairship, with the theme, "Building for Resilience, Innovation, Cooperation and Sustainability."

Several key world leaders will participate in the high-profile Summit. Prime Minister Narendra Modi will be joined by Russian President Vladimir Putin, Chinese President Xi Jinping, South African President Cyril Ramaphosa, Egyptian President Abdel Fattah El-Sisi, Indonesian President Prabowo Subianto and Iranian President Masoud Pezeshkian.

The Summit will begin with a closed session for BRICS member countries on "Inclusive Global Governance and Strengthening Multilateralism." Leaders of the BRICS member countries will also visit the Bharat Innovates exhibition at Bharat Mandapam. This will be followed by a joint tree-planting ceremony and a gala dinner hosted by Prime Minister Modi.

Tomorrow, Prime Minister Modi will welcome leaders of Member nations and ten partner countries for the open session on Resilience, Innovation, Cooperation and Sustainability: Shaping the Future for Inclusive Global Growth. The partner countries are Belarus, Bolivia, Kazakhstan, Cuba, Malaysia, Nigeria, Thailand, Uganda, Uzbekistan and Vietnam are also participating in the summit.

**<><>BRICS TEAM/1145**

**SWATI DP-I 12.09.2026**

**BIRLA-GURU GRANTH SAHIB**

Lok Sabha Speaker Om Birla has extended greetings to citizens on the occasion of the Prakash Purab of Sri Guru Granth Sahib today. In a social media post, Mr. Birla said that Sri Guru Granth Sahib imparts a profound spiritual message of humanity, love, equality, service, compassion, and harmony. He added that the teachings of Guru Granth Sahib inspire everyone to walk on the path of truth, renounce ego, serve the needy, and foster feelings of love and respect towards all beings. The Lok Sabha Speaker wished that the light of the sacred teachings of Sri Guru Granth Sahib illuminates everyone's lives with knowledge, wisdom, peace, and goodwill, and strengthens the bonds of brotherhood, unity, and humanity in society. <><><>

**SAMARTH/SAKLEN/0830 HRS**

**SWATI MP-I 12.09.2026**

**IMD-WEATHER**

The India Meteorological Department (IMD) has issued an orange colour warning for heavy rainfall accompanied by thundersquall for Coastal Andhra Pradesh today. According to the IMD, heavy rainfall is also expected over Uttarakhand, Gujarat, Konkan, Goa, Madhya Pradesh, Maharashtra, and Chhattisgarh during the day. Similar weather conditions are expected over Odisha, Telangana, West Bengal and parts of North East India. The Met Department predicted thunderstorm and lightning conditions over Tamil Nadu, Puducherry, Karaikal, Vidarbha, Bihar, Rajasthan, and Andaman and Nicobar Islands till tomorrow. <><><>

**SAKLEN/0647 HRS**

**SWATI MP-II 12.09.2026**

**9/11 ANNIVERSARY**

Americans have commemorated the 25th anniversary of the September 11 terror attacks, remembering the nearly 3,000 people who lost their lives and the far-reaching consequences of the attacks. Memorial ceremonies were held across the United States, featuring wreath-laying ceremonies, moments of silence, vigils and the reading of the names of the victims. The anniversary also saw community service and volunteer activities held in tribute to those who died.

On 11th of September in 2001, Al-Qaida terrorists hijacked four commercial passenger planes. Two of the aircraft were flown into the World Trade Center towers in New York, while another struck the Pentagon near Washington, D.C. The fourth plane crashed into a field near Shanksville, Pennsylvania, after passengers attempted to overpower the hijackers.

At the Pentagon, President Donald Trump attended a commemorative ceremony alongside senior members of his administration and former National Security Adviser Condoleezza Rice. In New York, Vice-

President JD Vance joined a memorial ceremony at the World Trade Center site, where former Presidents George W. Bush, Bill Clinton, Barack Obama and Joe Biden also paid tribute to the victims. Moments of silence were observed at the times when the attacks took place, while the names of nearly 3,000 victims were read aloud.

The annual Tribute in Light illuminated the Manhattan skyline with two powerful beams of light, while landmarks across New York were lit in blue to mark the solemn occasion. A separate ceremony was also held in Shanksville, Pennsylvania, where United Airlines Flight 93 crashed after passengers fought back against the hijackers, preventing the aircraft from reaching its intended target. <><><>

**VISHAL/PTI/0740 HRS**

**SANJIO DP-I 11.09.2026**

**SHAH - GURU GRANTH SAHIB**

Union Home Minister Amit Shah has extended his wishes to the countrymen on the occassion of Prakash Purab of Sri Guru Granth Sahib today. In a social media post, Mr Shah said that by conferring the status of 'Guru' upon Sri Guru Granth Sahib, Sri Guru Gobind Singh conveyed the message that true guidance in life comes from knowledge, truth, and principles. He added that the sacred scripture encompasses invaluable teachings on service, sacrifice, equality, compassion, and humanity, which will forever inspire society toward human welfare.

**<><>SAMARTH/SAKLEN/1013**

**SANJIO :: MADHVI DP-I**
**12.09.2026**

**REV. PM BILATERALS**

Prime Minister Narendra Modi today held bilateral talks with his Ethiopian counterpart Dr. Abiy Ahmed Ali on the sidelines of the 18th BRICS Summit in New Delhi. **The Ministry of External Affairs said in a statement that the two leaders held discussions aimed at further strengthening the bilateral Strategic Partnership. Both the leaders reviewed progress across key sectors, including economic**

**cooperation, defence and security partnership, and capacity building. The meeting built on Prime Minister Modi's historic visit to Addis Ababa in December 2025. The two leaders also exchanged perspectives on regional and international developments of mutual interest.and reaffirmed their commitment to close cooperation in multilateral fora. During the meeting, Prime Minister Modi expressed appreciation for Ethiopia's participation in the 18th BRICS Summit and noted that its presence helped in reinforcing the collective voice of the Global South.**

The Prime Minister also held bilateral talks with his Malaysian counterpart Anwar Ibrahim on the margins of the BRICS Summit being held under India's chairship.

Prime Minister Narendra Modi is also slated to hold bilateral talks with Chinese President Xi Jinping later in the day.

**<><><>BRICS TEAM/ MAIL/ 1131**

**SWATI::SUMIT MP-I**

**12.09.2026**

**UP FLOOD RELIEF**

Amid the worsening flood situation in Uttar Pradesh, the state government has stepped up relief and rescue operations to assist affected families. At least 25 districts are currently affected by flooding following heavy rains and the release of water from dams. Our correspondent has the details:

**[V/C-SUSHIL TIWARI]**

***According to the state relief commissioner's Office, around 8,000 people were shifted to safe locations on Thursday alone, taking the total number of evacuated people to around 21 thousand. Affected people are also being provided safe shelter, with around 3 thousand individuals currently staying in relief camps.***

***Keeping in view the risk of disease outbreaks during floods, the Health Department has also remained fully active. A total of 1,165 medical teams have been deployed in affected areas.***

***Meanwhile Intermittent rain continues in many districts of the state including the capital Lucknow. The Meteorological Department has predicted rain with thunder and lightning in the***

***eastern and western parts of the state in the next five days.***
***SUSHIL CHANDRA TIWARI AAKASHWANI NEWS LUCKNOW.***

**SUSHIL CHANDRA TIWARI/LUCKNOW /MAIL/0646 HRS.**

**SWATI MP-II 12.09.2026**

**CRICKET-T20 ASIA CUP**

In Women's Cricket, India will face defending champions Sri Lanka in the summit clash of T20 Asia Cup in Dubai tomorrow. Sri Lanka stormed into the final last night defeating Pakistan by four wickets. Chasing a target of 131, Sri Lanka overhauled the score in 18.4 overs, posting 134 runs for the loss of 6 wickets. Earlier put into bat, Pakistan posted 130 runs for the loss of five wickets in stipulated 20 overs. Pakistan skipper Fatima Sana scored 47 and picked up 4 wickets but could not save the match. She was adjudged player of the match.

Seven times champion India topped the group stage with three wins before defeating Bangladesh by 40 runs in the semifinal. Sri Lanka had defeated India in the final of the 2024 edition to claim their maiden Asia Cup title. <><><>

**CB/NET/TV/0437 HRS**

**SANJIO DP-II 12.09.2026**

**REV. DAY HOCKEY**

In Hockey, India reached the final of the Women Junior Asia Cup 2026 defeating South Korea 5-1 in Moqi, China today.

For India Supriya scored a hat trick, while Madhu Sidar and Sukhveer Kaur also found the net for India. Yuri Jeong scored South Korea’s only goal of the match. India will face the winner of the second semifinal between China and Japan in the final.

The victory follows India’s 19-0 quarterfinal win over Pakistan. India topped its group, which also included Japan, Malaysia and South Korea. India is seeking a third consecutive Women’s Junior Asia Cup title after winning the tournament in 2023 and 2024.

**<<<>>> NANDINI/NET/1156**

**SANJIO DP-I**

**12.09.2026**

**JOSHI- BHARAT INNOVATES**

Union Education Minister Pralhad Joshi has said that Bharat Innovates Exposition at BRICS Summit 2026 is designed to take innovation emerging from higher education and research institutions to the world. Sharing a video message in a social media post, Mr Joshi said that it is a matter of pride for the country to welcome all the dignitaries at the exposition. He said that under the visionary leadership of Prime Minister Narendra Modi India's innovation system has grown rapidly. Mr Joshi added that the journey of Bharat Innovates has created a global impact.

**BYTE- PRALHAD JOSHI**

**SHIVANG/BHANU/1154**